కారణజన్ముడు కేసీఆర్

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు
- బలిగేరలో వెయ్యి మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు



గద్వాల ఏరియా దవాఖానలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు, బీఆర్ఎస్ శ్రేణులు

గద్వాల/ గట్టు, ఫిబ్రవరి 17 : ఎన్ని జన్మలెత్తినా ఎవరూ కేసీఆర్ అందించిన సుపరిపాలనను తీసుకురాలేరని బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు నాయుడు, మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల పేర్కొన్నారు. జిల్లాకేంద్రం గద్వాలతోపాటు గట్టులో మాజీ ముఖ్యమంత్రి, కే సీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బలిగేరలోని శివాలయంలో శివస్వాముల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించి కేసీఆర్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం బలిగేర ఫారెస్ట్‌లో గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్ పిలుపుమేరకు బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో వెయ్యి మొక్కలు నాటారు. జిల్లా కేంద్రం గద్వాలలోని ఏరియా దవాఖానలో గర్భిణులు, రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. దవాఖాన ఆవరణలో ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం చేశారు. గద్వాలలోని తన స్వగృహం ఆవరణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామలతో కలిసి బాసు హన్మంతు ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. మండల కేంద్రం గట్టు పీహెచ్‌సీలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు అంగడి బస్వరాజు, నూర్‌పాషా, రామునాయుడు, బాసు గోపాల్, తిమ్మప్పగౌడ్, రాయాపురం వీరేశ్, బొజ్జయ్యనాయుడు, జయసింహారెడ్డి, వెంకటేశ్, రాజునాయుడు, భాస్కర్, తిమ్మప్ప, సామేల్, కృష్ణ, రాజగోపాల్, జంగం రవి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

పోరాట యోధుడు కేసీఆర్

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కురువ విజయ్‌కుమార్



రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న కురువ విజయ్‌కుమార్

గద్వాల, ఫిబ్రవరి17: తెలంగాణ కోసం 14 ఏండ్లు చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప పోరాట యోధుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు డాక్టర్ కురువ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్, పొష్టికాహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 10ఏండ్లు అద్భుతంగా రాష్ట్రాన్ని పాలించి దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం ఎక్కడికి వెళ్లినా తెలంగాణలో మళ్లీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో జీవించాలని జములమ్మ అమ్మవారిని వేడు కుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లి కార్జున, ప్రతాప్‌రెడ్డి, రాము, రవి, నర్సింహ, మద్దిలేటి, రాంకుమార్, కృష్ణ, మధు, తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 28 ఫిర్యాదులు

- కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 17 : ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయ ణ,నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ : వ్యక్తి మృతి

మల్దకల్, ఫిబ్రవరి 17 : రెండు బైక్‌లు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని శేషంపల్లి గ్రామ స్టేజి సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై నందికర్ కథనం ప్రకారం మండలంలోని మద్దెలబండ గ్రామానికి చెందిన కుర్వ ఈరన్న (35) అయిజ పట్టణానికి వెళ్లి తిరుగు పయనమయ్యారు. ఈ క్రమంలో శేషంపల్లి స్టేజి సమీపంలోకి రాగానే ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్నాయి. దీంతో ఈరన్న అక్కడిక్కడే మృతి చెందాడు. అమరవాయి గ్రామానికి చెందిన ఎరుకలి నర్సింహులు కూడా త్రీవ గాయాలు కాగా వెంటనే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం గద్వాల దవాఖానకు తరలించినట్లు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ దవాఖానకు పోస్టు మార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 17 : ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీసీఈవో యాదయ్యతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి 53 దరఖాస్తులు వచ్చాయని, ఫిర్యాదులు పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వసతి గృహాలను పర్యవేక్షించాలి

మండల ప్రత్యేకాధికారులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. అక్కడ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అవసరాలు ఏమేమి ఉన్నాయనే విషయాలపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో ఉపాధి హామీ సిబ్బందికి పని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ఉన్నారు.

పోలీస్ ప్రజావాణికి 3 ఫిర్యాదులు

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి మూడు ఫిర్యాదులు అందాయని డీసీఆర్బీ డీఎస్పీ, ఇన్‌చార్జి అదనపు ఎస్పీ ఉమా మహేశ్వరరావు తెలిపారు. భూతగాదాల ఫిర్యాదులు 2, పరస్పర గొడవల ఫిర్యాదులు 1 మొత్తం మూడు ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు.

ప్రజావాణిలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, అధికారులు

వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట చౌరస్తాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



పెబ్బేరు దవాఖానలో రోగులకు పండ్లు పంచుతున్న నాయకులు

ప్రజా బాంధవుడు కేసీఆర్

- ఊరూరా బీఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి, పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్న కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 17: కేసీఆర్ జన్మదిన వేడుకలను వనపర్తి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి కేక్ కటింగ్ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి వృక్షార్చన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రజా బాంధవుడిగా కేసీఆర్ నిలిచారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కురుమూర్తియాదవ్, అశోక్ , పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్లు బండారు కృష్ణ, నాగన్నయాదవ్, కంచె రవి, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రవి, రమేశ్‌నాయక్, నాయకులు గులాంఖాదర్, నీలస్వామి, గిరి, హేమంత్, జోహెబ్, చిట్యాల రాము, సునీల్, ఇమ్రాన్, కవిత, శ్వేత, భాగ్య రాజు, జానంపేట శ్రీను, క్రాంతి కుమార్, వజ్రాల రమేశ్, ఇంతియాజ్, శివ, అలీ, భాను, లక్ష్మణ్ ఉన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, ఫిబ్రవరి17: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సత్య నారాయణ గౌడ్, నాయకులు ముంత మల్లయ్య యాదవ్, శివ, శేఖర్, విష్ణు, రాము పాల్గొన్నారు.

ప్రజల దేవుడు కేసీఆర్

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 17: తెలంగాణ ప్రజలకు కేసీఆర్ దేవుడు అయ్యారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సామ్యానాయక్, మాజీ సర్పంచ్ వెంకటరమణ, కృష్ణయ్యగౌడ్, బాలాంజనేయులుగౌడ్, శ్రీను నాయక్, అరుణ సురేందర్, మాజీ ఎంపీటీసీ గోపాల్, నాయకులు జాత్రునాయక్, భూమయ్య, ఆంజనేయులుగౌడ్, మల్లేశ్, శరత్, నరేందర్, వెంకటేశ్, గొడుగు సత్యం, బు చ్చిబాబు గౌడ్, ప్రతాప్, కుర్మయ్య, చెన్న య్య, శంకర్ మణ్యం పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, ఫిబ్రవరి 17 : తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని గ్రం థాలయ కార్యాలయంలో ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద మందడి మండలంలోని చిన్నమందడి ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ సీఎం జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్ 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు నరేశ్ , నాగేంద్రంయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, బాలరాజుయాదవ్, కురుమూర్తి, విష్ణు, రమేశ్, మధుసూదన్‌గౌడ్, ఎండీ ఖాదర్, మద్దిలేటి, కృష్ణ, నిరంజన్, తిరుపతి, సేనాపతి, రమేశ్, పురుషోత్తంరెడ్డి, కురుమూర్తి, శ్రీనివాసులు, ఆంజనేయులు, వెంకటయ్య, నర్సింహ, వెంకటస్వామి, మొగిలయ్య, రాజు, విష్ణుమూర్తి, పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, ఫిబ్రవరి 17: తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మంగమ్మ, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాట్టారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర ప్రదాత కేసీఆర్ జన్మదిన సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అథితిగృహంలో జరిగిన వేడుకల్లో మాజీఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మొగిళి శ్రీధర్‌గౌడ్ కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా అథితిగృహం ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం సర్కారు దవాఖానలో రోగులకు పండ్లు, బెడ్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్‌పర్సన్ గాయిత్రి యాదవ్, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, సిరాజ్, రియాజ్, అనిల్, లక్ష్మయ్య, మాసన్న, జానకిరాములు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, ఫిబ్రవరి 17: మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా పెబ్బేరు మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే, స్థానిక సుభాష్ చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, ఫిబ్రవరి17: మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం కొత్తకోట పట్టణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బీఆర్ఎస్ శ్రేణులు కేక్‌కట్ చేసి పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలోని రోగులకు బీఆర్ఎస్ శ్రేణులు పండ్ల పంపిణీ చేశారు. అలాగే మండలంలోని కానాయపల్లిలో కేసీఆర్ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేశ్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాసులు, అయ్యన్న, రవీందర్‌రెడ్డి, బాబురెడ్డి, నాగన్న, శ్రీను, నెహ్రూ, వినోద్ సాగర్, గోవర్ధన్, రాజు, మొగిలన్న, శేఖర్ పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, ఫిబ్రవరి17 : శాంతినగర్‌లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు స్వాములు ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్, ఈశ్వర్‌రెడ్డి, రెహమాన్, శేషన్న, రామగోవిందు, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

గట్టు, ఫిబ్రవరి 17 : మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని తప్పెట్లమొర్సు పాఠశాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆంజనేయులుగౌడ్ ఆదేశాను సారం పదో తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకులు పరీక్షా మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌గౌడ్, వీరేశ్, హల్లిబాబు, లచ్చగౌడ్, శేఖర్, నర్సింహులు, నరేంద్ర, హరి పాల్గొన్నారు.

రాజోళి మండలంలో..

రాజోళి, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా రాజోళి మండల నాయకులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మద్దిలేటి, వెంకట్రాముడు, కృష్ణ, తిక్కయ్య, కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,ఫిబ్రవరి17: మండలకేంద్రంలోని బస్టాండ్‌లో తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటయ్య నాయుడు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం పటాకులు కాల్చి కేట్‌కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ బాలస్వామి, శాంతన్న, తిరుపతి, రమేశ్‌నాయక్, నవీన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాపయ్య పాల్గొన్నారు.

గోపాల్ పేట, ఏదుల మండలాల్లో

గోపాల్‌పేట, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని సోమవారం గోపాల్‌పేట, ఏదుల మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు ఘనంగా నిర్వహించారు. జై తెలంగాణ...జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. పార్టీ కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అడ్డాకుల తిరుపతి యాదవ్, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ హర్యానాయక్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ గువ్వల రాములు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



ఏదులలో కేక్‌కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు, రైతులు



వీపనగండ్ల ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



ధరూరు పీహెచ్‌సీలో మొక్కను నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్ నాయుడు, అబ్రహం



అమరచింత కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు

పాన్‌గల్‌లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తాటికుంటలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నమందడి పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్

శాంతినగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు స్వాములు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

ఖిల్లాఘణపురం మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరులో కేక్‌ను కట్‌చేసి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

పైరవీకారులను ఆశ్రయించొద్దు

- రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ వీపీ గౌతం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 17 : గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు అనుమతి పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేందుకు పనులు ప్రారంభించాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ వీపీ గౌతం సూచించారు. సోమవారం జిల్లాలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కొత్తకోట మండలం రామనాథపురం, వనపర్తి మండలంలోని అప్పాయపల్లి గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించారు. అప్పాయి పల్లి గ్రామంలో లబ్ధిదారులు సువర్ణ, వరలక్ష్మిఇండ్లను తనిఖీ చేపి వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్నారు. అప్పాయి పల్లి, రాజాపేట గ్రామాల్లో ఇదివరకే ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయ ఆవరణ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నమూనా హౌస్‌ను పరిశీలించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో హౌసింగ్ సంస్థ అధికారులు , ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రూ.5లక్షలు విడుతల వారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ అవుతాయని, పైరవీదారులను ఆశ్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. మార్చి 31లోపు లబ్ధిదారులకు మొదటి విడుత చెల్లింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పంచాయతీ కార్యదర్శులు మొబైల్ యాప్ ద్వారా ఫోటోస్ తీసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్దేశిత డిజైన్ ఏమీ లేదని, 400 చదరపు గజాల్లో వారికి నచ్చిన విధంగా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చని చెప్పారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ త్వరలోనే లబ్ధిదారులకు సమావేశం ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించుకొని, మార్చి 31వ తేదీ లోగా మొదటి దశ పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నిర్మాణం కోసం ఇసుక గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దగ్గర్‌లోని రీచ్ నుంచి తాసీల్దార్ అనుమతి ద్వారా ఉచితంగా ఇసుకను పొందవచ్చని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , జెడ్పీ సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, హౌసింగ్ అధికారులు విరోబా, పర్వతాలు,పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, తాసీల్దార్లు రమేశ్‌రెడ్డి, ఎంపీడీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం లబ్ధిదారులతో మాట్లాడుతున్న గౌతం

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

కొత్తకోట, ఫిబ్రవరి17: తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా మండలంలోని రామనంతపురం గ్రామంలో సోమవారం పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను కలిసి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌతమ్ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన రూ.5లక్షలు 4 విడుతల వారీగా చెల్లిస్తుందని, ఆ డబ్బు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే జమవుతుందన్నారు. మొదటగా లబ్ధిదారులు తమ సొంత 400 చదరపు అడుగుల ప్లాటులో సొంత డబ్బుతో బేస్‌మెంట్‌కు అయ్యే ఖర్చు వారే పెట్టుకోవాలని, వీఆర్వో వచ్చి తనిఖీ చేసి ఫొటోలు ప్రభుత్వానికి పంపిస్తే వాటిని పరిశీలించి దానికి సంబంధించిన డబ్బును ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చెన్నమ్మ, వీఆర్వో పవిత్ర, ఎంపీవో సుదర్శన్, గ్రామ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నమూనా గృహాలు త్వరగా పూర్తి చేయాలి

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 17 : ఇందిరమ్మ నమూనా గృహాలను ప్రతి మండలానికి ఒకటి చొప్పున మార్చి నెలలో పు నిర్మించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులకు అదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఫేజ్-1 ఇండ్లు, డబుల్ బెడ్రూం నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సంతోష్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, అధికారులు చైతన్య, భాస్కర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలి..

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 17 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. సోమవారం ఎర్రవల్లి మండలంలోని బట్లదిన్నెలో ఇందిరమ్మ ఫేస్-1 ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ సంతోష్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇంజినీర్ చైతన్య, ఎస్ఈ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో అజర్ మొహినుద్దీన్, భాస్కర్, కార్యదర్శి నివేశ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

అలంపూర్ చౌరస్తా, ఫిబవరి 17 : రేషన్ బియ్యాన్ని అక్రమంగా కర్నూల్‌కు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న ఘటన సోమవారం చోటుచేసుకున్నది. ఎస్సై మహేష్ కథనం ప్రకారం.. కర్నూల